# నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...!

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050



రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :32 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 28-06-2024 పేజీలు :4 వెల : 2రూ




# రైతు రుణమాఫీ పై క్లారిటీ వచ్చేసిందిగా...!

**నమస్తే హైదరాబాద్ :** ఆరు నూరైనా రైతు రుణమాఫీ చేసి తీరుతామని.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టంచేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. ఆగస్టులోగా రెండు లక్షలు మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. ఆగస్టు కాదు అంతకన్నా ముందే చేసి చూపిస్తామని.. రైతు రుణమాఫీని ఎవరు ఆపలేరన్నారు. ప్రజాభిప్రాయం సేకరించి, విధి విధానాలు రూపొందించి, అసెంబ్లీలో చర్చించి రైతు భరోసా అమలు చేస్తామని.. రైతు భరోసా విషయంలోనూ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని భట్టి పేర్కొన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా ఇష్టమొచ్చినట్టు రైతుభరోసా ఇవ్వబోమని.. రైతులతో మాట్లాడి, విధివిధానాలు రూపొందిస్తామన్నారు. అన్ని హామీలు అమలు చేస్తామని భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి మంత్రులు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.గత ప్రభుత్వ పాలనలో మిషన్ భగీరథ పేరుతో 42వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని భట్టి విక్రమార్క ఆరోపించారు. %ఖజ=% ఇంటింటికి మంచినీళ్లు ఇస్తే.. కొత్తగూడెంలో తాము మళ్లీ 125కోట్లతో పనులు ఎందుకు చేపడతామని ప్రశ్నించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటినీ నెరవేరుస్తామని%ొా% రాష్ట్ర ప్రజల డబ్బుకు జవాబుదారీగా ఉంటామని భట్టి పేర్కొన్నారు. రామగుండంలో సూపర్ క్రిటికల్ టెక్నాలజీ తో థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మించేందుకు ప్రణాళికలు చేస్తున్నామని.. త్వరలో శుభవార్త వింటారని పేర్కొన్నారు. ప్రణాళికాబద్ధంగా రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తామన్నారు. త్వరలో ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టు నుంచి నీళ్లు పారిస్తమన్నారు. కొత్తగూడెం పాల్వంచ రెండు పట్టణాలు కలిపి కార్పొరేషన్ ఏర్పాటు, స్థానికంగా ఐటీ హబ్ ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు డబ్బులు ఇవ్వదు ఇవ్వదు అని ప్రచారం చేశారని.. కానీ.. తాము ఒకేసారి 7,500 కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామని భట్టి పేర్కొన్నారు.

# పీసీసీ అధ్యక్ష పదవిపై

## సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీ: టీపీసీసీ అధ్యక్షుడిగా కొత్తవారిని నియమించేందుకు ఏఐసీసీ కసరత్తు చేస్తోందనే ప్రచారం నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పీసీసీ అధ్యక్ష పదవీకాలం ముగిసిందని అన్నారు. పీసీసీ కొత్త అధ్యక్షుడిగా ఎవరిని నియమించినా వారితో కలిసి పని చేస్తానని, అధ్యక్షుడి నియామకంపై తనకంటూ ప్రత్యేక ఛాయిస్ ఏదీ లేదని ఆయన స్పష్టం చేశారు. అధిష్ఠానం ఎవర్ని నియమించినా వారితో కలిసి పనిచేయడమే తన బాధ్యత అని అన్నారు. తాను టీపీసీసీగా ఉన్న కాలంలో రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి వచ్చిందని, పార్లమెంటు ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచామని ఆయన ప్రస్తావించారు. అసెంబ్లీ ఎన్నికలకు మించి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటింగ్ శాతం పెరిగిందని పేర్కొన్నారు.ఇక కేసీఆర్ పూర్తిగా చేతులెత్తేయడం వల్లే బీజేపీకి లాభం జరిగిందని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్‌కు డిపాజిట్లు వచ్చిన చోట తాము గెలిచామని, బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిన చోట బీజేపీ గెలిచిందని అన్నారు. ఢిల్లీ మీడియాతో ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి చిట్ చాట్ చేశారు

### కక్షపూరిత రాజకీయాలకు పాల్పడబోను

తాను కక్షపూరిత రాజకీయాలకు పాల్పడబోనని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేసీఆర్‌కు గద్దె దింపాలన్న తన జీవిత లక్ష్యం నెరవేరిందని అన్నారు. " ముఖ్యమంత్రిగా నా రెండో కల నెరవేరింది. బీఆర్ఎస్‌ను లోక్‌సభభలో జీరో చేశాను. ఆ పార్టీని సున్నా చేయాలన్న కోరిక కూడా నెరవేరింది. తెలంగాణను పునర్నిర్మించడమే ఇప్పుడు నా ముందున్న ఏకైక లక్ష్యం. కేసీఆర్ పాలనలో తెలంగాణ పూర్తిగా ధ్వంసం అయింది" అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఓమ్నీ వ్యాన్‌ను నడిపిన మాజీ సీఎం కేసీఆర్..



**నమస్తే హైదరాబాద్ :** ఫామ్ హౌస్?లో కారు నడుపుతున్న కేసీఆర్. ఇదేదో సరదా కోసం కాదు డాక్టర్ల సూచన మేరకు ఆయన ప్రతిరోజు మాన్యువల్ కారును డ్రైవ్ చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఓల్డ్ మోడల్ మారుతి ఓమ్ని వెహికల్?ని తెప్పించారు. కొన్ని నెలల క్రితం కేసీఆర్?కు తుంటి ఎముకకు ఆపరేషన్ జరిగింది. అప్పటినుంచి మెల్లమెల్లగా నడక ప్రారంభించాలని డాక్టర్లు సూచించారు. ఇప్పుడు రెండవ దశలో తుంటి గట్టి పడాలంటే మాన్యువల్ ట్రాన్స్మిషన్ ఉన్న కారు డ్రైవ్ చేయమని డాక్టర్లు సూచించారు. ఇందుకోసమే ఆయనే మాన్యువల్ గేర్ బాక్స్ ఉన్న ఓమ్ని వెహికల్?ని వాడుతున్నారు. దీనివల్ల క్లచ్, గేర్, ఎక్సెటర్?ని పదేపదే నొక్కడంతో కాళ్లు తుంటి వెముకలు కట్టిపడతాయని డాక్టర్లు చెప్పినట్లు తెలుస్తోంది. దీంతో రోజూ వారి వ్యాయామంలో భాగంగా ఉదయం, సాయంత్రం రెండు పూటలా ఆయన ఓమ్ని వాహనంలోనే ఫామ్ హౌస్ మొత్తం చుట్టేస్తున్నారు. నిజానికి కేసిఆర్?కి డ్రైవింగ్ అంటే చాలా ఇష్టం.నాయకులతో సమావేశాలు అక్కడి నుంచే..

# కాంగ్రెస్ కు కేటీఆర్ సూచన..



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ యువతను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందన్నారు మాజీ మంత్రి

2లో

# 9ఏళ్లకే ఐపీఎస్ అయిన చిన్నారి..



**నమస్తే హైదరాబాద్ :** అతి పిన్న వయసులోనే ఐపీఎస్ అయిన చిన్నారి. పోలీసుల చేత గౌరవ వందనం తీసుకుంది. ఈ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేయడంతో ఆ వీడియో సంచలనంగా మారింది. ప్రస్తుతం కాలంలో వయసుతో సంబంధం లేకుండా పిల్లలు, పెద్దలు ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతున్నారు. ముక్కు పచ్చలారని చిన్నారులకు చిన్న వయసు లోనే నిండు నూరేళ్ళు నిండి పోతున్నాయి. తాజగా వారణాసికి చెందిన తొమ్మిదేళ్ల చిన్నారికి సంబంధించిన ఓ హృద్యమైన కథ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రణవీర్ భారతి అనే చిన్నారి కి %ఞూా% అధికారి కావాలనే కల ఉంది. అయితే విధి వక్రీకరించింది. దీంతో ఆ చిన్నారి బ్రెయిన్ ట్యూమర్ బారిన పడింది. తాను ఒకటి తలిస్తే దైవమొకటి తలుస్తుందన్న నానుడి ఇక్కడ బాగా అన్వయం అవుతుంది. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్?లోని మహా మన క్యాన్సర్ ఆస్పత్రిలో బ్రెయిన్ ట్యూమర్‌కు చికిత్స పొందుతోంది ఈ చిన్నారి.

2లో

# ట్రాక్ తప్పిన ఖా'కీచకుడు'..

## మైనర్ బాలికను ట్రాప్ చేసి..



**నమస్తే హైదరాబాద్ :** జనాలకు రక్షణగా నిలవాల్సిన ఓ కానిస్టేబుల్ గతి తప్పాడు. ఓ మైనర్ బాలికను ట్రాప్ చేసి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ ఘటన హైదరాబాద్ రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది. మైనర్లను టార్గెట్ చేసి..

2లో

# మంత్రి కొండా సురేఖ ఆసక్తికర వ్యాఖ్యలు



2లో

## ఓమ్నీ వ్యాన్‌ను నడిపిన మాజీ సీఎం కేసీఆర్..

గతంలో తెలంగాణ నుంచి ఢిల్లీ వరకు కార్ ర్యాలీలో భాగంగా ఆయనే స్వయంగా కారు నడిపారు. ఆ తర్వాత ఎంజి కంపెనీకి సంబంధించిన ఒక ఎలక్ట్రిక్ కారు కూడా కొనుగోలు చేసి ఆయన ఫార్మ్ హౌస్?లో ఉపయోగించుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో అధికారం కోల్పోవడంతో తన ఫామ్ హౌస్ కు పరిమితం అయ్యారు కేసీఆర్. అక్కడే వ్యవసాయం చేస్తూ కొత్త వంగడాలను పండిస్తున్నారు. అందులోనూ తుంటి ఎముక గాయం తరువాత కొన్ని రోజులు నంది నగర్ లో నివాసం ఉన్నారు. ప్రస్తుతం తన ఫామ్ హౌస్ లో గడుపుతున్నారు. ఏవైనా పార్టీ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించాలన్నా తన ఫామ్ హౌస్ వద్దకే నాయకులను పిలిపించుకుని చర్చిస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూనే వ్యూహాలనకు పదును పెడుతున్నారు. ఎలాగైనాసరే వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పుంజుకునేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. అటు ఆరోగ్యం, ఇటు రాజకీయం రెండింటినీ సమతుల్యం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు గులాబీ బాస్ కేసీఆర్.

## కాంగ్రెస్ కు కేటీఆర్ సూచన..

కేటీఆర్. మెగా డీఎస్సీ అంటూ దగా చేశారని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ వేస్తామని, ఉద్యోగాలు భర్తీ చేస్తామని తేదీతో సహా ప్రకటించింది మీరుకాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు సాంకేతిక కారణాలు సాకుగా చూపి తప్పించుకుంటున్నారన్నారు. గతంలో కేసీఆర్ ప్రకటించిన డీఎస్సీ ఉద్యోగాల నోటిఫికేషన్ రద్దు చేసి అదనంగా కేవలం 5వేల ఉద్యోగాలు మాత్రమే జోడించారన్నారు. గ్రూప్ 2, గ్రూప్ 3 సంఖ్య పెంచకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తెలంగాణ యువతకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈరోజు హైదరాబాద్?లోని నంది నగర్ నివాసంలో తనను కలిసిన నిరుద్యోగ యువతకు ఈ మేరకు హామీ ఇచ్చారు కేటీఆర్. ఏ నిరుద్యోగులైతే కాంగ్రెస్?కు అండగా నిలిచారో.. ఇప్పుడు వారే కథానాయకులై కాంగ్రెస్?ను నిలదీస్తారని కేటీఆర్ చెబుతున్నారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్ణయమే ఫైనల్ అన్న దానికి అనుగుణంగా పోస్టులను భర్తీ చేయండన్నారు. మొదటి సంవత్సరంలోనే 2లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని, మాటను నిలబెట్టుకోమని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వెంటనే వార్షిక జాబ్ క్యాలెండర్ విడుదల చేయండని, లేకుటే విద్యార్థి, యువజన విభాగం తరపున పెద్ద ఎత్తున ప్రత్యక్ష పోరాటానికి కూడా సిద్దంగా ఉన్నామని హెచ్చరించారు. ఈరోజు ఆయన నివాసంలో కలిసిన విద్యార్థులు, నిరుద్యోగులకు ధైర్యాన్ని ఇచ్చారు మాజీ మంత్రి కేటీఆర్.

## ట్రాక్ తప్పిన ఖా'కీచకుడు'..

వారి ఫోటోలు మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరిస్తున్నాడు ఈ కీచకుడు. తాజాగా ఇంటర్ చదివే బాలికను ఇలానే బెదిరించి.. అత్యాచారం చేశాడు. బాధితురాలు, తన తల్లి సాయంతో పోలీసులుకు ఫిర్యాదు చేసింది. 2020 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ ప్రదీప్ గతంలో రాజేంద్రనగర్, కొంపల్లి, కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్లలో పని చేశాడు. ప్రస్తుతం అతడు శంషాబాద్ ఆర్.జి.ఏ పోలీస్ స్టేషన్‌లో పని చేస్తున్నాడు. అయితే రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న క్రమంలో స్థానికంగా ఉండే ఓ బాలికను ప్రదీప్ ట్రాప్ చేశాడు. ఇంటికి ఎదురుగా ఉన్న మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పాడు. చర్చికి వెళ్లే సమయంలో చనువు పెంచుకుని.. పెళ్లి చేసుకుంటానని చెప్పాడు. తన భార్యకు పిల్లలు పుట్టరని ఆమెను వదిలేస్తానని చెప్పుకొచ్చాడు. ఆపై మైనర్‌పై లైంగిక దాడి చేసి.. ఆ దృశ్యాలు రికార్డు చేశాడు. వాటిని సోషల్ మీడియాలో పెడతానని బెదిరిస్తూ.. పలుమార్లు అత్యాచారం చేసినట్లు తెలిపారు బాధితురాలి తల్లి. శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురి చేశాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలిక ప్రవర్తనలో మార్పులు గమనించిన పేరెంట్స్.. గట్టిగా అడగడంతో విషయం చెప్పిందంటున్నారు తల్లిదండ్రులు. దీంతో బాధితులు రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ప్రదీప్ గతంలో కూడా ఇలా లైంగిక వేధింపులకు పాల్పడి సస్పెండ్ అయినట్లు తెలిసింది. కానిస్టేబుల్ ప్రవర్తనపై ఉన్నతాధికారులు సీరియస్ యాక్షన్ తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది.

## మంత్రి కొండా సురేఖ ఆసక్తికర వ్యాఖ్యలు

వరంగల్: మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరతారంటూ కొంతకాలంగా ఊహాగానాలు వెలువడుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ విజయం సాధించిన నాటి నుంచి ఈ ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారంపై మంత్రి కొండా సురేఖ స్పందించారు. "ఆయన రాడు .. వచ్చిన చేర్చుకోబోం. హైప్ కోసం కాంగ్రెస్‌లో చేరుతున్నట్లుగా ప్రచారం చేసుకోవడం ఆయనకు అలవాటే" అని కొండా సురేఖా వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ పర్యాటనకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షణ సందర్భంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు.ఇక వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తామని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి పర్యటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి 1 గంటకు వరంగల్ టెక్స్‌టైల్ పార్క్‌కు చేరుకుంటారని, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలిస్తారని తెలిపారు. ఆ తర్వాత వరంగల్ అభివృద్ధి, స్మార్ట్ సిటీ పనులపై రివ్యూ నిర్వహిస్తారని చెప్పారు.వరంగల్ పాత మాస్టర్ ప్లాన్‌ను మార్చాల్సిన అవసరాన్ని, కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను సీఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. వరంగల్‌ను ఇండస్ట్రియల్ కారిడార్‌గా మార్చి... ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని చూస్తున్నారని, దశలవారీగా వరంగల్ అభివృద్ధి చేస్తామని కొండా సురేఖ చెప్పారు.

## మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ




నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి హనుమకొండ జిల్లా .కాజిపేట్ మండలం బాపూజీ నగర్ లో అల్ఫా ఒమేగా హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్ మహిళల కు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న రెండు బ్యాచెస్ కి సర్టిఫికెట్లు, లక్కీ డ్రా ద్వార ఉచిత కుట్టు మిషన్లు గోట్రస్ట్ చైర్మన్ జాన్ మార్కండేయా ఆధ్వర్యంలో వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతులమెదుగా పంపిని చేసి, సమాజ సేవలో, మహిళా సాధికారతలో ముందువరసలో ఉండే అల్ఫా ఒమేగా ట్రస్ట్ వారిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విజయ శ్రీ రాజాలి, ఎంపీ సమత రాజు, నిఖిల్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.డివిజన్ పరిధిలోనీ గోపన్ పల్లి లో రూ.30.00 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను,రాజీవ్ నగర్ లో రూ.15 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను గురువారం కాలనీ వాసులతో కలిసి స్థానిక కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డులు పనులను, భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు.అనంతరం కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు,శ్రీనివాస్, ప్రభాకర్,మురగ,మన్నేరమేష్,రంగస్వామి, చిన్న శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, మల్లేష్,గోపన్ పల్లి ,రాజీవ్ నగర్ కాలనీ వాసులు, స్థానిక నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ముట్టడిలో పాల్గొన్న కాంగ్రెస్ యువజన నాయకులు






నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరెడ్డి ఆదేశాలతో నేడు పరీక్ష పత్రాల రద్దు అయిన నీట్ పరీక్షను రద్దు చేసి మళ్ళీ నీట్ పరీక్ష పెట్టాలని డిమాండ్ చేస్తూ నేడు డిల్లీలో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి గారి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, జనగామ నియోజకవర్గ అధ్యక్షులు కమలాకర్ యాదవ్, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, తొర్రూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్, కోడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుల యకన్న, పెద్ద వంగర మండల కాంగ్రెస్ అధ్యక్షులు హరికృష్ణ యువజన కాంగ్రెస్ నాయకులు అభిరామ్ మరియు బనుక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతిని జయప్రదం చేయండి



- కామ్రేడ్ దొడ్డి కొమరయ్య ఆశయాలను కొనసాగిస్తాం.
- బహిరంగ సభ పోస్టర్స్ ఆవిష్కరణ.
- ఎర్ర అఖిల్ కుమార్ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి

నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి జూన్ 27: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా జూలై 4వ తేదీన తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే బహిరంగ సభనూ విజయవంతం చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ పిలుపునిచ్చారు.బహిరంగ సభ పోస్టర్స్ నూ గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ నాటి నిజాం పాలనలో ఖాసీం రిజ్వీ సైన్యం అండదండలతో గ్రామాలలో దొరలు, పెత్తందారులు దేశముఖ్ లు పరిపాలనపరంగా ప్రజలను ఎంతో హింసలకు గురి చేసేవారు అని అన్నారు. రకరకాల పన్నుల పేరుతో, శిస్తులు వసూలు చేస్తూ ప్రజలను నానారకాల హింసలు పెట్టేవారన్నారు.ఎవరైనా ఎదురు తిరిగితే గడీలలో వేసి గొడ్డును ను బాదినట్టు బాదేవారని ప్రజల మానప్రాణాలకు రక్షణ లేదు నాట్లు వేసే మహిళా కూలీలను నగ్నంగా బతుకమ్మలను ఆడించడం ఆనాటి దొరలకు ఒక దర్పంగా ఉండేది ఇలాంటి హింసలకు, పంటల దోపిడీలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ నాయకత్వలలో ఆనాడు గుతపల సంఘాలు వెలిశాయన్నారు. వాటి ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన సంఘాలు వెలిసి గ్రామాలకు కాపలాదారులుగా ఉంటూ పంటలను రక్షించుకునేవారు. ఈ క్రమంలో విసునూరు దేశముకు వ్యతిరేకంగా, కామ్రేడ్ దొడ్డి కొమురయ్య నాయకత్వంలో పెద్ద ఊరేగింపు జరుగుతుండగా విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి జరుగుతున్న ఊరేగింపు పై విచ్చలవిడిగా కాల్పులు జరపడంతో ఆ కాల్పుల్లో దొడ్డి కొమరయ్య అమరత్వం పొందాడు అన్నారు. దొడ్డి కొమరయ్య అమరత్వంతో పల్లెలన్నీ ఎరుపెక్కి 3000 గ్రామాలలో ఎర్రజెండా ఎగరవేసి గ్రామ స్వరాజ్యాలు సాధించుకున్న ఘనత సంఘానికి ఉందన్నారు ఆనాటి వీరుల త్యాగాలు, పోరాటాలు విజయాలు ఈనాటి యువతరానికి తెలియజేసి, నాటి ఉద్యమ స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న దుష్ట రాజకీయాలకు వ్యతిరేకంగా యువతను,ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత కమ్యూనిస్టు విప్లవ పార్టీలపై ఉందన్నారు. అందులో భాగంగానే జూలై 4వ తేదీ తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగే ర్యాలీ మరియు బహిరంగ సభలను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య, వేర్పుల లక్ష్మయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు కాసర్ల దుర్గయ్య, పివైఎల్ జిల్లా నాయకులు వేర్పుల పరశు రాం, ఇఫ్టు నాయకులు మామిడి సుధాకర్, కమటం బిక్షం, ఎరసాని అంజయ్య,పి డి ఎస్ యు నాయకులు విజయ్ రెడ్డి, ప్రగతిశీల ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ల ద్వారా ప్రజల ప్రాణాలతో చెలగాటం

- సెల్ టవర్ల రేడియేషన్ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది
- గర్భిణీలకు చిన్న పిల్లలకు ప్రమాదకరంగా మారిన సెల్ టవర్.





బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్) :బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలచిత్తారి నగర్ లో అక్రమంగా సెల్ టవర్ నిర్మాణం, దీనిని బోడుప్పల్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పడతం లోకేష్ ఆధ్వర్యంలో పనులు నిలిపివేయడం జరిగినది తక్షణమే దీన్ని కమిషనర్ గారికి కాలనీవాసులు తెలియజేయాలని, పనుల ఆపాలని డిమాండ్ చేశారు,

సెల్ఫోన్ టవర్ల వల్ల రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్ ఇబ్బడి ముబ్బడిగా పెరిగి పోతుందని, దీనివల్ల పర్యావరణానికి తీవ్రనష్టం జరుగుతుందని పలువురు వాదిస్తున్నారు. ఇలాంటివి పాఠశాలల దగ్గర నిర్మించడము ప్రాణాలతో చెలగాటమని కాల్ మీ వాసులు వాపోయారు తక్షణమే ఈ సెల్ టవర్ ను అడ్డుకోవాలని కమిషనర్ గారిని కోరుకుంటున్నారు,ఫోన్ల వేగం పెరుగుతున్న కొద్దీ యువత, పిల్లలు వాటికి మరింత అతుక్కు పోతున్నారు. సెల్ఫోన్‌లు, టవర్ల నుంచి వెలువడే రేడియేషన్ ప్రాణాలకు ప్రమాదమని ఈ మధ్య కాలంలో అనేక మంది నోటి నుండి వినిపిస్తున్న మాటలు. సెల్ఫోన్లు జనం చేతుల్లోకి వచ్చినప్పటి నుంచే కొన్ని భయాలు రాజ్యమేలుతున్న మాట నిజం. ఈ నేపథ్యంలో సెల్ టవర్లతో ప్రమాదం ఉంటుందని అంతా బలంగా నమ్ముతున్నారు. సెల్ఫోన్ టవర్ల నుంచి, మొబైల్స్ నుంచి వెలువడే రేడియేషన్ మనుషులపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న చర్చ గత దశాబ్ద కాలంగా సాగుతుంది. నేటికి దీనిపై స్పష్టత లేకుండా పోయింది. సెల్ ఫోన్ టవర్ల రేడియేషన్ల వల్ల పిచ్చుకలు కనుమరుగయ్యాయని, పలు జాతుల పక్షులు అంతరించిపోతున్నాయని, ఆ రేడియేషన్ మనుషులకు కూడా హాని కలిగిస్తుందని ఇప్పటి వరకూ చాలామంది నిపుణులు హెచ్చరిస్తూ వచ్చారు. సెల్ టవర్ల రేడియేషన్ వల్ల చర్మ సమస్యలు వస్తాయని, క్యాన్సర్ కూడా వస్తుందనే ప్రచారం కూడా ఉంది, గర్భిణి స్త్రీలకు వీటి ద్వారా ప్రమాదకరం,

విద్యుదయస్కాంతక్షేత్ర సంకేతాలపై జరిపిన విస్తృత పరిశోధనల్లో మొబైల్ టవర్ నుంచి వచ్చే రేడియేషన్ ఎటువంటి హానికరమైన ఆరోగ్య సమస్యలను కలిగించదని తేలింది. సెల్ఫోన్ తరంగాలు మన శరీరంలోని కణాలను వేడెక్కించడమే రేడియేషన్ కణాలు వేడెక్కడం ద్వారా వాటి పనితీరు, జన్యు నిర్మాణం దెబ్బతింటుంది. సెల్ఫోన్ రేడియేషన్ ఆ స్థాయిలో లేదన్నది చాలామంది అభిప్రాయం. ప్రభుత్వం సూచించిన సురక్షిత పరిమితుల మేరకే, ఫోన్ రేడియేషన్ ఉంటున్నదని వారి వాదన. ఈ వివాదం తేలనంత వరకూ, వాటి వినియోగంలో కాస్త జాగ్రత్త వహించడంలో నష్టమేమీ లేదు.

స్పీకర్ ఫోన్‌లో మాట్లాడటం, ఫోన్ నిరంతరం జేబులో కాకుండా పక్కన ఉంచుకోవడం,మొక్కలు, పక్షుల మీద సెల్ఫోన్ టవర్ల రేడియేషన్ ప్రభావం ఉందని కొందరు పరిశోధకుల నమ్మకం. అయస్కాంత శక్తిమీద ఆధారపడే పక్షులను సెల్‌టవర్లు అయోమయానికి గురి చేస్తాయనీ, వీటి నుంచి వెలువడే ఎలక్ట్రోమాగ్నటిక్ రేడియేషన్ వాటి గుడ్లను నాశనం చేస్తాయనీ వారంటున్నారు. ఈ విషయాల గురించి కూడా కచ్చితమైన సమాచారం లేకపోవడం ఆశ్చర్యకరం. 5జీతో రేడియో ఫ్రీక్వెన్సీ రేడియేషన్ ఇబ్బడి ముబ్బడిగా పెరిగి పోతుందని, దీనివల్ల పర్యావరణానికి తీవ్రనష్టం జరుగుతుందని పలువురు వాదిస్తున్నారు. ఫోన్ల వేగం పెరుగుతున్న కొద్దీ యువత, పిల్లలు వాటికి మరింత అతుక్కు పోతున్నారు. 5జీ వేగంతో వచ్చే ఫోన్లు వారిని ఇంకా కట్టి పడేసే ప్రమాదం లేకపోలేదు. ఇదిలావుంటే పలు దేశాల్లో 5జీ సేవలతోపాటే కరోనా విజృంభించడం యాదృచ్ఛికం. ఈనేపథ్యంలో ఈ రెండింటి మధ్యా ఏదో సంబంధం ఉందనే అపోహ మొదలైంది. ఇలాంటి సెల్ టవర్లను జనావాసాల మధ్య నిర్మించడమే అంత శ్రేయస్సు కాదని పలువురి అభిప్రాయం తక్షణమే ఇలాంటి సెల్ టవర్లను నిలిపివేయాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు ఇందులో కాలనీ వాసులు పాల్గొన్నారు, ఇందులో కాలనీ ప్రెసిడెంట్ శంకరయ్య, పడతం లోకేష్, జయ కృష్ణ, హనుమంతు, నారాయణ, నరసింహ,రాజు, వెంకట్ రెడ్డి, లక్ష్మీనారాయణ, బి ఎన్ పతి, రామకృష్ణ, సాయి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# పరారి లో ఉన్న నిందితులను పట్టుకున్న పోలీసులు





ఘట్కేసర్ (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని మాజీ ఎంపీటీసీ గడ్డం మహేష్ హత్య కేసులో సహకరించిన శ్రీరాములు తండ్రి యాదగిరి 44 ఎన్ఎఫ్సీ నగర్, తోక రాజు అంబేద్కర్ నగర్, ఇద్దరు పరారీలో ఉన్న విషయం విధితమే, తేదీ 26.6.2024 రాత్రి 9 గంటల సమయంలో శ్రీరాములు, తోకరాజు, ఎన్ఎఫ్సి నగర్ లో ఉన్నట్లుగా పోలీస్ కి సమాచారం అందిన వెంటనే అక్కడికి వెళ్లి పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకున్నారు.గడ్డం మహేష్ హత్య కేసులో ప్రవీణ్ మరియు శ్రీనివాసులకు సహకరించినట్లు వీరు ఒప్పుకున్నారు. నిందితుల దగ్గర నుంచి గడ్డం మహేష్ కు చెందిన బంగారు గొలుసు, ఉంగరం, సెల్ఫోన్ పోలీసులు సీస్ చేశారు శ్రీరాములు మరియు తోక రాజు లను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు

# సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు కౌంటర్..



నమస్తే హైదరాబాద్ : పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కయ్యాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఆరోపించడం విడ్డూరంగా ఉందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. మెదక్?లో బిజెపిని బిఆర్ఎస్ పార్టీయే గెలిపించిందని సీఎం స్థాయి వ్యక్తి గాలి మాటలు మాట్లాడటం సరికాదన్నారు. మెదక్ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలుంటే అందులో మూడు చోట్ల బిఆర్ఎస్ మెజారిటీ సాధించిందని గుర్తు చేశారు. రఘునందన్ రావు సొంత నియోజకవర్గం దుబ్బాకలో కూడా బిఆర్ఎస్ మెజారిటీ సాధించిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డి పల్లిలో బీజేపీకి మెజారిటీ వచ్చింది అని, అక్కడ బిజెపీకి కాంగ్రెస్ ఓట్లు ఆయనే మళ్లించారా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన మహబూబ్?నగర్?లో బిజెపి ఎలా గెలిచిందని అడిగారు. మహబూబ్?నగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారని.. వారంతా కలిసి బిజెపిని గెలిపించారా? అని నిలదీశారు.ఇక కొడంగల్లో సీఎం రేవంత్ రెడ్డి 32 వేల మెజారిటీతో గెలిచారని.. పార్లమెంటు ఎన్నికల్లో అక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి 21 వేల మెజారిటీ మాత్రమే వచ్చిందని గుర్తు చేశారు. మిగతా ఓట్లను రేవంత్ రెడ్డి బిజెపికి వేయించారా? అని ప్రశ్నలు సంధించారు. ఇక అలాగే గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఎంపీగా ప్రాతినిథ్యం వహించిన మల్కాజిగిరిలో బిజెపి భారీ మెజారిటీతో ఎలా గెలిచిందని అడిగారు. ఈ రెండు చోట్ల కాంగ్రెస్ పార్టీ బిజెపిని గెలిపించిందా? సమాధానం చెప్పాలన్నారు. బిజెపి పంచన చేరింది, మోడీ శరణు చొచ్చింది సీఎం రేవంత్ రెడ్డి అని ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి బిజెపి ఎజెండా అమలు చేస్తున్నది సీఎం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. నిండు సభలో ప్రధాని మోడీని పెద్దన్న అని సంబోధించింది ఎవరు అని అడిగారు. ప్రధాని మోడీ, సీఎం రేవంత్ రెడ్డి కుమ్మక్కై సింగరేణిని ప్రైవేటు పరం చేస్తున్నారని కీలక ఆరోపణలు చేశారు మాజీ మంత్రి హరీష్ రావు. విభజన హామీలపై సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయడం లేదన్నారు. రెండు జాతీయ పార్టీలు కలిసి ప్రాంతీయ శక్తి అయిన బిఆర్ఎస్?ను టార్గెట్ చేశాయన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటయ్యాయని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటు అన్నారు మాజీ మంత్రి హరీష్ రావు.

# పచ్చి రొట్ట పైర్ల వాడకంపై రైతులకు అవగాహన సదస్సు

## నిర్వహించిన వ్యవసాయ విస్తరణ అధికారి సాగర్



దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్) తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దేవరుప్పుల మండలంలోని కామారెడ్డి గూడెం గ్రామంలోని రైతు ఆవుల ప్రభాకర్ రెడ్డి తన వ్యవసాయ క్షేత్రంలో పచ్చి రొట్ట పైర్ల వాడకంపై. రైతులకు అవగాహన సదస్సు నిర్వహించిన వ్యవసాయ విస్తరణ అధికారి సాగర్. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ మధ్యకాలంలో రైతులు అధిక దిగుబడులను సాధించాలనే ఉద్దేశంతో పంటలకు అవసరం ఉన్న , లేకున్నా రసాయన ఎరువులు ను అధిక మోతాదులో వాడుతున్నారు, ఫలితంగా నేల నిస్సారంగా మారుతుంది. గతంలో రైతులు పంట వెయడానికి ముందు పశువులు ఎరువుల వాడకం గొర్రెల మందను తోలడం పచ్చిరొట్ట పైర్ల సాగు పచ్చిరోట్ల పంటల ఆకులను పొలంలో వేసుకొని కలియ దున్న కొనేవారు. ఇలా చేయడం వల్ల నెలసర వంత మావడమే కాకుండా పంటకు కావలసిన పోషకాలు లభిస్తాయి.: పచ్చిరొట్ట ఎరువుల రెండు రకాలు : 1 పచ్చి రొట్టపైర్లు. 2 పచ్చి రొట్ట ఆకులు. %గా% పచ్చి రోట్ట పైర్లు: ఇవి మొక్క వేరు బోడి పెల్లో ఉంటూ నత్రాజనని స్థిరీకరించి మొక్కలను అందిస్తాయి. ప్రధాన పంట వేయడానికి కనీసం 60 రోజులు వ్యవధి ఉన్నప్పుడే పచ్చి రొట్ట పైర్లను సాగు చేయాలి. 45 నుంచి 50 రోజులకు పూత దశలో పచ్చిరొట్ట పైర్లను నెలలో కలయదున్ని 10 నుంచి 15 రోజులపాటు కుల్లనేస్తే సేంద్రియ పదార్థంగా మారి పోషకాలు తరువాత వెయ్యబోయే పంటలకు అందుతాయి. పైర్లు ముదిరితే పీచు పదార్థం పెరిగి త్వరగా కుల్లదు ఉదాహరణ: జిలుగా,జానుము, పిల్ల పెసర,ఉలవలు, పెసర, అలసంద, గోరుచిక్కుడు, మినుము, కంది, వేరుశనగ,వెంపలి మొదలైనవి సాగర్ తెలిపారు.

# బోడుప్పల్ మేయర్,డిప్యూటీ మేయర్ అవిశ్వాసం పై "బిఆర్ఎస్" నయా స్కెచ్

- చామకూర మల్లారెడ్డి "విప్"జారితో సందిగ్ధంలో కార్పొరేటర్లు!
- అవిశ్వాసం వీగిపోతుందని బిఆర్ఎస్ ధీమా

బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్ ):బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సామల బుచ్చిరెడ్డి,డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీరవి గౌడ్ లపై పెట్టిన అవిశ్వాసం రోజుకో మలుపు తిరుగుతూ తీవ్ర ఉత్కంఠతను నెలకొల్పుతుంది.బోడుప్పల్ మేయర్, డిప్యూటీ మేయర్ లపై ఈనెల 29న అవిశ్వాసం తీర్మానం ఉన్న నేపథ్యంలో బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ విప్ బాధ్యతలను స్థానిక శాసనసభ్యులు మాజీమంత్రి చామకూర మల్లారెడ్డికి అప్పగించగా బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు 14 మందికి చామకూర మల్లారెడ్డి బుధవారం విప్ జారీ చేశారు.దీంతో పార్టీని వీడిన 10 మంది కార్పొరేటర్లు తాము గెలిచిన పార్టీకి అనుకూలంగా మద్దతిస్తారా? లేక వ్యతిరేకంగా ఓటు వేసి తమ పదవులను పోగొట్టుకుంటారా? వేచి చూడాలి..




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..